నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | ఫిబ్రవరి 04, 2024 | www.navatelangana.com

కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని రైస్ మిల్లు,లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్(సీఐటీయూ) యూనియన్ చిట్యాల మండల నాయకులు రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతుకు నోటీసు అందజేశారు .చిట్యాల మండల కేంద్రంలో శనివారం అందించారు. ఈ సందర్భంగా రైస్ మిల్ రంగంలోని లారీ డ్రైవర్లు 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నందున గ్రామీణ బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు సిలువ అంజయ్య అధ్యక్షులు సయ్యద్ అజీద్ , జంగిల్ మోహన్, నరసింహ, మల్లెబోయిన లింగస్వామి, పుల్లెల యాదయ్య అవిశెట్టి కృష్ణ, పండుగ కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డికి ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ సమ్మె నోటీసు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 51నీ సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ యూనియన్ జిల్లా సోషల్ మీడియా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, యూనియన్ మండల నాయకులు ముసుకు మహేష్, బండారు నవీన్ కుమార్, మర్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలోబడ్జెట్ ప్రతులు దగ్ధం

నవతెలంగాణ-నల్గొండటౌన్



నల్గొండటౌన్

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్ ఇది పేదల బడ్జెట్ కాదని పెద్దలకు ఉపయోగపడేది గా ఉన్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ.1,17,528.79 కోట్లు మాత్రమే అన్నారు. వ్యవసాయ రంగాభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు. దేశం బాగుకు పేదలు, యువకులు, మహిళలు, రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు, రాయితీలు కల్పించినట్లు బడ్జెట్‌లో ప్రకటించారని పేర్కొన్నారు. పియం కిసాన్ నిధి కింద 11.8 కోట్ల మందికి సంవత్సరానికి రూ.6వేల ల చొప్పున ఇస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పారని దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా వాస్తవంగా కిసాన్ సమ్మాన్ పథకం 8 కోట్ల మందికి మాత్రమే పంపిణీ జరుగుతున్నదని తెలిపారు . సన్నచిన్నకారు రైతులను నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఫసల్‌భీమా 4 కోట్ల మందికి ఉపయోగపడుతున్నదని ప్రకటించారని వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్‌బీమా క్లైంలు వస్తున్నాయన్నారు. అవి కూడా జరిగిన నష్టంలో 25 శాతానికి మించడం లేదని అన్నారు. ప్రీమియంతో ఇన్సూరెన్స్ కంపెనీలు వేలకోట్లు లాభాలు ఆర్జించడాన్ని గమనించి తెలంగాణతో సహా 8 రాష్ట్రాలు ఫసల్‌భీమా నుండి 2000 సంవత్సరంలోనే బయటకు వచ్చాయన్నారు., దేశవ్యాప్తంగా 1361 మండీ (మార్కెట్‌లలో) 3 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతున్నట్లు తెలిపారు. మొత్తం దేశంలో వ్యవసాయోత్పత్తుల మార్కెట్ 18 లక్షల కోట్లకు చేరి, కనీస మద్దతు ధరలు రైతులకు లభిస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పారని ఇది ముమ్మాటికి రైతులను భ్రమలకు గురిచేసే ప్రకటన మాత్రమేఅన్నారు. గతంలో ఉపసంహరించుకున్న 3 నల్ల చట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. తక్షణమే రుణాల మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, రైతు సంఘం నాయకులు జిల్లా అంజయ్య, పాక మల్లయ్య, సల్లోజు విష్ణుమూర్తి, కోటేశ్వరరావు, దండంపల్లి యాదయ్య, నకిరేకంటి జానయ్య, గడ్డం రాములు,వట్టిపల్లి వెంకన్నశివ, కర్నాటి శ్రీరంగం, శివమ్మా తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం రైతు సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను వారు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 14.75 కోట్ల మంది రైతులు ఉండగా ఎనిమిది కోట్ల మందికి మాత్రమే పథకం పంపిణీ జరుగుతుందన్నారు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పేదలకు ఉపయోగపడే బడ్జెట్ కాదని ఇది పెట్టుబడిదారులకు ఉపయోగపడే బడ్జెట్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ అవిశెట్టి శంకరయ్యరైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ ,చిట్యాల మాజీ ఎంపీపీ జోగ్రిగల శ్రీనివాసులు, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు,గునగంటి క్రిష్ణయ్య జిట్ట స్వామి,ఊడుగు సత్తయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్...

తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ ను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాల కుంచం కావ్య



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 10, 11 వ తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొంచెం కావ్య పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోనిబీసీ సంక్షేమ బాలికల హాస్టల్ లో నల్లగొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెక్షన్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రం లో విద్యార్థులు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మహిళలు, విద్యార్థులకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో స్త్రీలు బయట తిరగలేని పరిస్థితుల్లో ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చినా అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతాయి తప్ప విద్యార్థులు, మహిళలకు రక్షణ కల్పించలేవన్నారు. రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కు అఖిలభారత గర్ల్స్ కన్వీనర్ దిప్తితాదార్‌హాజరవుతారనితెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి బాలికల హాస్టల్ వార్డెన్ భాగ్యలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకాపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, ఖమ్మం పాటి సాయి, బాలకృష్ణ, సౌజన్య కల్పన, రాధిక, అంజలి, స్వాతి, కావ్య మాధవి, దేవి , రేణుకా, పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేసిన గుత్తా అమిత్ రెడ్డి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన పాల ఊశయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని , రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న పాల బిక్షం లను శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా వెంకటరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల ఊశయ్య కుటుంబానికి 20వేల రూపాయలు, పాలభిక్షంకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ,మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, పోలేపల్లి సత్యనారాయణ ,పాల సూరయ్య, వేలుపల్లి సందీప్, కుక్కల బిక్షం ,చిన్నపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నరేందర్ రెడ్డిని కలిసిన కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

బాధితురాలిని పరామర్శించిన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన సుంకి సక్కుబాయమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రామచంద్రయ్య, చెరువుపల్లి సైదులు, పశుపతి యాదయ్య, యాదగిరి, గణేష్, ఎల్లయ్య, నరసింహ పాల్గొన్నారు.

12న హుండీ లెక్కింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీని ఈనెల 12న లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి. సిరికొండ నవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

యువకుని దారుణ హత్య

నవతెలంగాణ-కేతెపల్లి

మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో యువకుని దారుణంగా హత్య చేసిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. శాలిగౌరారం సీఐ రాఘవరావు తెలిపిన వివరాల ప్రకారం ... ఇప్పలగూడెం గ్రామానికి చెందిన వంటల సైదులు (38) ను శుక్రవారం రాత్రి సుమారు 7 - 10 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. కుటుంబ నేపథ్యంలో హత్య జరిగిందా...?లేక వివాహేతర సంబంధమే హత్య కు గల కారణమా..? లేక ఆర్థిక లావాదేవీల కారణంగా హతమార్చురా... అనేది కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు త్వరలో తెలియజేస్తామని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పంచనామ కార్యక్రమంలో కేతపల్లి ఎస్సై శివతేజ పాల్గొన్నారు.

యువతను మరోసారి మోసం చేసిన మోడీ ప్రభుత్వం



నవతెలంగాణ-నల్గొండటౌన్

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది భారతీయ యువకులను మోసం చేసేవిధంగా ఉందని శనివారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా "ఉద్యోగాల సృష్టి" అనే పదాలు పదే పదే ప్రస్తావించిన, వాస్తవంగా ఎన్ని ఉద్యోగా అవకాశాలు కల్పించారో అస్పష్టంగానే ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలతో నిండిపోయాయాని, మంత్రి వాగ్దానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు .మోడీ ప్రభుత్వం గతంలో ఇలాంటి నెరవేర్చని వాగ్దానాలను ఇచ్చి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు. అదేవిధంగా2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 125 దేశాలలో భారతదేశానికి 111 ర్యాంక్ ఇచ్చింది. ఇది దేశానికి 'తీవ్రమైన' ఆకలి తీవ్రతను సూచిస్తుందని . ఇది గత సంవత్సరం ర్యాంక్ 107 (2022) నుండి పడిపోయిందన్నారు . అయితే నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం సరియైంది కాదని అన్నారు .

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు తప్పదు

- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్గొండటౌన్

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. శనివారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 44 మందిని కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వీరిలో ఒకరికి రెండు రోజులు జైలు, ముగ్గురికి ఒక రోజు జైలు 2000 వేల చొప్పున జరిమానా విధించారు. మిగిలిన 40 మంది వ్యక్తులకు గాను రూ.34వేల జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎవరైనా తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ డానియల్ , సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కులగణనపై బీజేపీ వైఖరి వెల్లడించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మరో రెండు నెలల్లో దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేప థ్యంలో ఇప్పటికే జాతీయ పార్టీలైన కాంగ్రెస్‌తో సహా 22 రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపడుతామని స్పష్టం చేశాయని, కానీ బీజేపీ మాత్రం సమగ్ర కులగణనపై ఇంతవరకు తమ వైఖరి వెల్లడించకుండా బీసీలపై వివక్ష చూపిస్తుందని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆరోపించారు. శనివారం స్థానికంగా ఫిబ్రవరి 8,9వ తేదీల్లో చేపట్టనున్న బీసీల చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు.ఫిబ్రవరి 8న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద బీసీల ధర్నా 9వ తేదీన అఖిలభారత జాతీయ ఓబీసీ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,జానపాటి రవి, భూపతి నరేష్, కుమ్మరికుంట్ల సుధాకర్,రాంబాబుయాదవ్, గోపి, వంశీ, శివ, మురళి, రవితేజ, సందీప్,నాగరాజు, శ్రీను, వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఆయా గ్రామాలకు కేటాయించిన స్పెషల్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పలు గ్రామాల ఎంపీటీసీలు కూడా స్పెషల్ ఆఫీసర్లకు సహకరించాలని కోరారు.అదేవిధంగా ఐదు సంవత్సరాల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు.విద్యుత్ ఏఈ రాజేష్ మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన వారు ఫ్రీ ఆఫ్ కాస్ట్ తో కరెంటు మీటర్లు పెట్టుకోవాలని పలుమార్లు సూచించినా స్పందించడం లేదన్నారు.ఆయా గ్రామాల్లో ఎంపీటీసీలు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు, సూపరిండెంటెంట్ సయ్యద్ యాకూబ్, ఏపీయం సంకు హరి, ఏపీవో వెంకటేశం, ఏవో హేమలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీఐ ధనుంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ధనుంజయ్ గౌడ్‌ను శనివారం స్థానిక ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు , మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, శ్రీను, మహేందర్, కార్తీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-పెద్దవూర

జీవితంలో పదో తరగతి తొలిమెట్టు లాంటిదని, విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాసి మంచి గ్రేడ్ సాధించాలని పెద్దవూర జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరి రాము సూచించారు. శనివారం పాఠశాల విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు.పరీక్షకు ముందు సరైన సిద్ధాంతం తీసుకోండి. మీరు చదివిన అంశాలను బాగా అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోవాలని తెలిపారు.పరీక్షకు ముందు రోజు ఒత్తిడి తగ్గించే పనులను చేయండి. ఇష్టపడే ఏదైనా చేయడం వల్ల మీరు ప్రశాంతంగా ఉండడానికి సహాయపడుతుందని అన్నారు.పరీక్ష హాల్‌కు వెళ్లే ముందు ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని అన్నారు.పరీక్ష హాల్‌లోకి ప్రవేశించే ముందు ఒక శ్వాస తీసుకోండి మరియు శాంతంగా ఉండటానికి ప్రయత్నించండి. మీరు ఒత్తిడి చెందుతున్నట్లు అనిపిస్తే, లోతైన శ్వాస తీసుకోవడం లేదా ఏదైనా మెడిటేషన్ సాధనను ప్రయత్నించడం వల్ల మీరు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు.పరీక్ష ప్రారంభమైనప్పుడు, మీరు ఎక్కువ సమయం కలిగి ఉన్నారని గుర్తుంచుకోండి. ప్రశ్నలను జాగ్రత్తగా చదవండి, మీరు అర్థం చేసుకున్న తర్వాత మాత్రమే సమాధానం ఇవ్వండని తెలిపారు.మీకు ఏదైనా ప్రశ్నకు సమాధానం తెలియకపోతే, దానిని వదిలివేసి మీకు తెలిసిన ప్రశ్నలను మొదట పూర్తి చేయండి. మీకు మరింత సమయం ఉంటే, మీరు తిరిగి వచ్చి ఆ ప్రశ్నలను పూర్తి చేయవచ్చు.పరీక్ష ముగిసే ముందు మీరు కచ్చితంగా అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చారని నిర్ధారించుకోండి.ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా, మీరు పరీక్ష హాల్‌లో ఒత్తిడికి గురికాకుండా ఉండవచ్చు. పరీక్ష హాల్‌లో ఏదైనా సమస్యను ఎదుర్కొంటే, టెస్టింగ్ అధికారిని సంప్రదించండి. వారు మీకు సహాయం చేయగలరు.



సేవా రంగంలో విద్యార్థుల ముందు ఉండాలి

- మీనా కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యతో పాటు సేవా రంగాల్లో విద్యార్థుల ముందు ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటి, క్యాన్సర్ , ఈఎన్‌టి, జనరల్ ఫిజీషియన్ పరీక్షాకేంద్రాలను ప్రారంభించారు సుమారు 350 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో అత్యంత ప్రామాణికమైన సేవారంగం వైద్య విభాగమని ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహించడం వల్ల ప్రజలకు మరింత దగ్గరవుతుందన్నారు.మరిన్ని సేవాసంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.విద్యార్థినులు మానసికంగా శారీరకంగా దృఢనిశ్చయంతో ముందుకు సాగడం వల్ల తల్లిదండ్రుల కలలను సహకారం చేయొచ్చున్నారు.మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనేక వ్యాధులను కట్టడి చేయుచున్నారన్నారు.కళాశాల చైర్మెన్ ఎండి మహ్మద్‌అలీ వైద్య సేవలో పాల్గొన్న అందరి డాక్టర్లకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్, డాక్టర్ సుమ్మయ బుతుల్ రోటరీ గ్లోబల్ విజార్డ్ ప్రెసిడెంట్ వర్ధన్ గంట, రోటరీ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ శివశంకర్, సురేస్, నంబూరి వెంకటరాజు, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్, మీనా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వాణి, మెగా మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ కర్నాకర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థినులకు 9వ తరగతి విద్యారినులు వీడ్కోలు పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటే శ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కేజీబీవీలలో నాణ్యమైన విద్య, వసతి కల్పించడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత పదవులు, ఉద్యోగాలు సాధించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల ద్వారానే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యారినులు ఆటాపాట, మాట కార్యక్రమాల ద్వార అందర్ని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారిణి విజయశ్రీ, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు మల్లీశ్వరి, జ్యోతి, శ్రీలత, లలితవాణి, సంపూర్ణ, స్రవంతి, రేవతి, ఆరుద్ర, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు వేగవంతం చేయాలి

- మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టభద్రుల ఓటు నమోదు వేగవంతం చేయాలని ఆర్డీవో చెన్నయ్య కోరారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలో గల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేసి ఓటు నమోదు చేయాలన్నారు ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి ఓటు నమోదు చేయాలని సూచించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, సమస్యలపై స్పష్టమైన పరిష్కారం చేయాలని సూచించారు ప్రభుత్వ భూముల యొక్క సంరక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డివిజన్‌లోని తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

- పీఏసీఎస్ చైర్మెన్ రామకృష్ణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని మండలంలోని ఆలగడప పీఏసీఎస్ చైర్మెన్ రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో సాగునీటిపై ఆధారపడి వరి పంట పొలాలు సాగు చేశారని తెలిపారు 30శాతం మంది రైతులు బోర్లు బావులు వేసుకొని పంటలు సాగు చేశారని ఇప్పుడు భూగర్భ జలాలు అడుగంటి పోయాయని వాపోయారు. పంట పొట్ట దశకు వచ్చిన సమయంలో నీళ్ల లేకపోవడంతో పంటలన్నీ ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎడమ కాలవ నుంచి నీటిని విడుదల చేసుకొని ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారని రైతుల కళ్ళ ముందు నుంచి నీళ్ల పోతున్న అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం శోచనీయమన్నారు.

విద్యాభివృద్ధికి పీఆర్‌పీ ఫౌండేషన్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-నాంపల్లి

విద్యాభివృద్ధికి పీఆర్‌పీ పౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని తహసీల్దార్ దేవసింగ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్ సబ్జెక్ట్ లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాలు ఉచితంగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ చెల్లం పాండురంగారావును అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, గజ్జల సత్యం, చెల్లం శివ తదితరులు పాల్గొన్నారు.

తాజా, మాజీ సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని ఎల్ఎంసీ మినీ ఫంక్షన్‌హాల్ శనివారంలో జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 18 గ్రామ పంచాయతీల తాజా,మాజీ సర్పంచులను సన్మానించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఐదేండ్ల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.ఐదేండ్ల కాలంలో సర్పంచులు ఆయా గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు,డంపింగ్ యార్డులు, స్మశాన వాటికల నిర్మాణం వంటి మహోత్తరమైన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు,ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు,ఎస్సై రంగారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్,సర్పంచులు నల్ల యాదయ్య, నగేష్, శాంతమ్మ వెంకటయ్య స్వాతి నవీన్‌రెడ్డి, సబిత యాదగిరి రెడ్డి, సక్కుబాయి లక్ష్మీప్రసన్న రవి, జంగయ్య పాల్గొన్నారు.

లింగసమానత్వంపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాల,కాలేజీలోని విద్యార్థులకు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పరిధిలోని మహిళా సాధికార కేంద్ర కో ఆర్డినేటర్ చైతన్య ఆధ్వర్యంలో శనివారం లింగ సమానత్వంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న సోషల్ మీడియా అనర్థాలపట్ల, పోక్సో చట్టం గురించి, బాలికలు



ఏ విధంగా ట్రాప్ లో పడుతున్నారో, బాడ్, గుడ్ టచ్ లతో పాటు, రుతుక్రమ పరిశుభ్రత, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి బాలబాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీల,సఖీ టీం సభ్యులు సుజాత, హర్షిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల వాడకంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఫెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో శనివారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నిత్యజీవితంలో జరుగుతున్న సంఘటనలు పలు సామాజిక విషయాలు నిత్యావసర వస్తువులు, కూరగాయల ఆకుకూరల వాడకం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డీసీ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి సమాజంపై, పలు సమస్యలపై చక్కని అవగాహన పెంపొందడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సాగు, తాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సాగు, తాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్‌రావు అన్నారు.శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ యాసంగిలో 3 లక్షలా 67 వేల ఎకరాలలో వరి పంట సాగు ఉందని సాగునీటి కోసం ు రైతాంగం ఇబ్బంది పడకుండా పంట చేతికి అందే వరకు సాగునీరందించాలన్నారు.వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటికి ఇబ్బందులు రావొద్దన్నారు. ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ,పంచాయతీ అధికారులను ఆదేశించారు. తదుపరి సభ్యలతో కలసి 2024-25 సంవత్సరానికి సంబంధించిన జెడ్పీ బడ్జెట్‌ను ఆమోదించారు. కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అన్ని శాఖలు దృఢసంకల్పంతో పనిచేయాలన్నారు.జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి అత్యవసర పనులకు రూ.కోటి వరకు ఖర్చు చేసుకోవచ్చన్నారు. జిల్లాలలో రైతుబంధు పథకంలో భాగంగా రైతాంగానికి పెట్టుబడి



సహాయం కింద 2023 వానాకాలం పంటకు గాను 2,76,764 మందికి రూ.310.82 కోట్లు అందించామన్నారు.ఇప్పటి వరకు ఈ యాసంగికి 1,19,965 రైతులకు రూ. 46.28 కోట్లు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు.రైతుబంధు నిధులు మూడెకరాల వరకు ఇచ్చిందని త్వరలో దాదాపు 80 వేల మంది కి ప్రభుత్వం అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.ఇటీవల గ్రామపంచాయతీ సర్పంచ్ లు పదవీకాలం పూర్తయిన సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున వారు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య మాట్లాడుతూ కేఆర్‌ఎంబీ పరిధిలోకి తెలంగాణ నీటి ప్రాజెక్టులను తీసుకోవద్దన్నారు.మన ప్రాజెక్టులపై మన హక్కులు ఉండాలన్నారు.నాగార్జున సాగర్‌లో నీటి లభ్యత లేకపోవడం వలన వచ్చే వేసవికాలంలో తాగునీటి సమస్య వచ్చే ప్రమాదం ఉందన్నారు. సాగర్ ఎడమ కాల్వ నుండి నీటిని వదిలి చెరువులను నింపాలని కోరారు.పాలేరుకు వెళుతున్న నీటిని సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలోని గ్రామాలలో చెరువులు నింపాలని డిమాండ్ చేశారు.పనుల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నుండి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని, కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆలమట్టి నుండి నీటి విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీ పరిధిలోకి తీసుకెళ్లవద్దని ప్రతిపాదించిన తీర్మానాన్ని జెడ్పీ సమావేశంలో ఆమోదించారు.శ్రీశైలం నుండి సాగర్‌కు నీటి విడుదల చేసి తాగునీటి అవసరాలకు నీళ్లు విడుదల చేయాలన్నారు.అనంతరం జెడ్పీటీసీలు, ఎంపీపీలు అడిగిన పలు పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ,జెడ్పీ సీఈఓ సురేష్,డీఆర్‌డీఓ పీడీ కిరణ్ కుమార్,డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డీఎఫ్ఓ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె కరపత్రం విడుదల

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె కరపత్రాన్ని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా.రాంమ్మూర్తి ముండల కేంద్రం లోని జాన్‌పాడ్ రోడ్‌లోని ఆటోస్టాండ్ వద్ద ఆటో కార్మికులతో కలిసి ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ల పరం చేస్తుందన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలను తెగ



హుజూర్‌నగర్‌లో..

నమ్ముతున్నదని, తద్వారా కార్మికులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికులపై ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు జోన్నలగడ్డ వెంకన్న, సుధాకర్, కొత్తరాములు, శ్రీను,చారి పాల్గొన్నారు.

పాలకవీడు: 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ దయాకర్‌కు, గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించి బొత్తలపాలెం గ్రామంలో కార్యదర్శి బాబుకు, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు తురికొండ వెంకటేశ్వర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు షేక్ లతీబి, లింగమ్మ గ్రామపంచాయతీ కార్మికులు దేవరకొండ భరత్, ఇరుగు రాములు, పొలగట్ల నాగేంద్ర, సత్యవతి,సైదయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ కోరారు. వనివారం సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీస్‌ను



మునగాలలో..

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో లావణ్యకు అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల కార్మిక కర్షక హక్కులపై దాడి చేస్తున్నదన్నారు.జాతీయత ఆచరణలో విదేశీ జపం చేస్తుందని దేశానికి ఆర్థిక వనరులను సమకూర్చే ప్రభుత్వ రంగ సంస్థలను, పెట్టుబడిదారులకు కారు చౌకగా అమ్మి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అస్సానియా, కార్మికులు, సురభి వెంకటేశ్వర్లు,కలగొట్ల వెంకటరెడ్డి, కనకయ్య, రంగారెడ్డి, జోష్, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రజా పోరాటాలు నిర్వహించడంలో సీఐటీయూ పాత్ర గొప్పదని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నేరేడుచర్లలో..

అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్‌కు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, జీపీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాసు, మండల అధ్యక్షుడు రణపంగ నర్సయ్య మట్టయ్య, ఎల్లమ్మ, నరేష్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

మునగాల: ఈ నెల 16న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారత్ బంద్‌ను విజ యవంతం చేయాలని సీఐటీయూ మండలం కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం.వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సోపంగు జానయ్య పిలుపునిచ్చారు. కోరారు. మండల పరిధిలోని రేపాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినయ్‌కుమార్‌కు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ



పెన్‌పహాడ్‌లో..

కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాపోలు సూర్యనారాయణ, రైతు సంఘం మండలకమిటీ సభ్యులు రావులపెంట రమేష్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు పరిష్కారమైన బేతవోలు చెర్వు వివాదం



నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని బేతవోలు గ్రామంలో ఉన్న వీర్లదేవి చెర్వు వివాదాన్ని శనివారం ఇరిగేషన్ డీఈ స్వప్న, ఏఈ మానస పరిష్కరించారు.బేతవోలు వీర్లదేవి చెరువు అలుగు వివాదం చెరువు మొనక పొలాల రైతులు అలుగు ఎత్తుగా ఉండటం వలనే తమ పొలాలు మునిగిపోతున్నాయని రాత్రికి రాత్రే బాంబులతో బ్లాసెంట్ పెట్టి పేల్చడంతో అలుగు పగిలి నీరు కిందికి వృథాగా పోతుంది.దీంతో చెరువు కింద రైతుల మధ్య గతంలో పలుమార్లు గొడవలు కేసులయ్యాయి.హుజూర్‌నగర్ నియోజకవర్గానికి తాగునీరందించాలనే ఉద్దేశంతో రైతులు మాట్లాడడం జరిగింది.ప్రస్తుతం సాగర్ నీరు విడుదల చేయడంతో పాత విధానమే మళ్లీ మొదటికొచ్చినది శనివారం చెరువులోకి వచ్చే నీరు వృథాగా పోకుండా ఎత్తు పెంచాలనే ఉద్దేశంతో అధికారులను ఒత్తిడి చేయడంతో అలుగు ఎత్తు పెంచేందుకు పనులు ప్రారంభించడంతో చిలుకూరు ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ క్రమంలో ఇరువురి రైతుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగినప్పటికీ ఇద్దరికీ సమానంగా ఉండేటట్లుగా అలుగును నిర్మిస్తామని చెప్పడంతో వివాదం సద్దుమణిగినది.వెంటనే అలుగు నిర్మాణం పనులను చేపట్టారు గతేడాది నుండి వివాదంలో ఉన్న రైతుల సమస్య పరిష్కారమైనదని తెలిపారు.

నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-అర్వపల్లి

నేడు మండలకేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షులు మోరపాక సత్యం తెలిపారు.సమావేశం మండలకేంద్రంలోని శ్రీ రామ ఫంక్షన్‌లో ఉంటుందని, ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరవుతున్నారని తెలిపారు.

దేశగాని చెన్నమల్లు ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దేశగాని చెన్నమల్లు ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలపరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు దేశగాని చెన్నమల్లు (80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి మృతదేహంపై అరుణపతాకాన్ని కప్పి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు గ్రామంలో పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.గ్రామంలో జరిగిన అనేక భూమి, కూలీ పోరాటాలలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. ఎన్నిఒడిదొడుకులొచ్చినా చనిపోయేంత వరకు ఎర్రజెండాను వీడలేదన్నారు.ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారన్నారు.నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజాఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఆ పార్టీ మండలకమిటీ సభ్యులు శిగవెంకన్న, సంపతివెంకన్న, నిమ్మలగోటి అబ్బులు, ఎల్లాంల ఐలయ్య, వజ్జె వినయ్, శిగ శ్రీనివాస్, నిమ్మల గోటి భిక్షం, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-నూతనకల్

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగ వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం అన్నారు.మండలకేంద్రంలోని దంతాలపల్లి-సూర్యాపేట ప్రధాన రహదారిపై ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రబడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగాభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థికమంత్రి బడ్జెట్ ఉపన్యాసం ఉపన్యాసించడమే తప్ప అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలకార్యదర్శి కుసుసైదులు, నాయకులు పులసరి వెంకటముత్యం, గజ్జలశ్రీనివాస్‌రెడ్డి, మున్న నాగమల్లు,దాసరి రవి,పంతం వెంకన్న తదితరు పాల్గొన్నారు.



'గుడితండా గ్రామాభివృద్ధికి కృషి చేస్తా'

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలంలోని గుడితండ గ్రామాభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని ఎంఈఓ అధికారి బోయిని లింగయ్య అన్నారు.శనివారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు.ఈ మేరకు గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములై అభివృద్ధికి తగిన సూచనలు,సలహాలు ఇవ్వాల్సిందిగా కోరారు.గ్రామంలోని సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పైఅధికారుల సూచనల మేరకు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి చింత సురేష్,ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ నాయకులు గుగులోత్ జయపాల్‌నాయక్,రామ్ సింగ్,తదితరులు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓను ఘనంగా సన్మానించారు.

కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా రమేశ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్‌ను శనివారం ఎన్నుకున్నారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సూర్యాపేట జిల్లాకు చెందిన లాదినేని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హైదరాబాద్ సచివాలయంలో యూనియన్ కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు దుర్గంశ్రీనివాస్ చేతుల మీదుగా



ఆయనకు నియామకపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీయోద్దీన్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శాంతికుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ భిక్షపతి, రాష్ట్ర ట్రెజరీ సుభాష్ పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్యమే పరిశుభ్రతకు మార్గం

- కార్మికుల ఆరోగ్యమే మా ధ్యేయం
- జిల్లా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యం కొరకై వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును ప్రారంభించిన జిల్లాలోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రియాంక ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఎంత ఆరోగ్యంగా ఉంటారో సూర్యాపేట ప్రజలు కూడా అంతే ఆరోగ్యంగా ఉంటారన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.శానిటేషన్ కార్మికుల ఆరోగ్యాన్ని పరీక్షించుటకు వచ్చిన వెన్నెల హాస్పిటల్ డాక్టర్లకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కరోనా సమయంలో చేసిన సేవలకు గాను సూర్యాపేట మున్సిపల్ కార్మికులకు జాతీయ స్థాయి అవార్డు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ తాహేర్‌పాషా, డీఈ సత్యరావు,శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సీహెచ్.శివప్రసాద్, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్-ఎస్ ప్రసాద్,వెన్నెల హాస్పిటల్ డాక్టర్ నరేష్, హాస్పటల్ సిబ్బంది, మున్సిపల్ జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న వారిని కార్మికులుగా గుర్తించాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూచార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 న జరిగే సమ్మె లో కార్మికులు పాల్గొనాలని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యం.రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.శనివారం ఆత్మకూరు ఎస్ మండలం నెమ్మికల్ గ్రామములో జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మె నోటీసు అందజేశారు.ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దాదాపు 20 ఏండ్లుగా పనిచేస్తున్న వీరికి ఎలాంటి ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదన్నారు. కోడిగుడ్ల ధరలు,గ్యాస్ ధరల పెరుగుతున్న ప్రకారం మధ్యాహ్న భోజన పథకం నిర్వహించిన వారికి చెల్లించడం లేదన్నారు. వారికి కనీసవేతనాలు లేవన్నారు. పిల్లలకు భోజనం పెట్టి, పెట్టుబడులు పెట్టి బకాయిల కోసం ప్రభుత్వాలను అడుక్కో వాల్సిన పరిస్థితుల రావడం చాలా దారుణమన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికవర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, మండలి వీరన్న, మారపాక ముత్తయ్య, కోడూరి మల్లయ్య, జలగం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీత అక్కమ్మకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ ఎస్.వెంకట్రావు చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడీ టీచర్,ఉత్తమ బీఎల్‌ఓ అవార్డును అందుకున్న పట్టణ 15వ అంగన్వాడి టీచర్, బీఎల్ఓ అక్కమ్మను శనివారం స్థానిక కనకదుర్గ దేవాలయంలో అన్నమయ్య భజన మండలి బృందం సన్మానించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కమ్మ భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకొని మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆమెను అభినందించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి సంఘం నాయకులు బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి చప్పిడి భిక్షం, ఆకుల రాము, రజని, వెన్న పద్మ, డి.అనంతలక్ష్మిపి. ఆండాలు, రేణుక, గోవర్ధని, నాగమణి, నారమ్మ పాల్గొన్నారు.



'పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి'

నవతెలంగాణ-గరిడేపల్లి

. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ కోరారు.శనివారం మండలకేంద్రంలోని ఎమ్మెస్‌భవన్‌లో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం మీసాల మట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చిన నాటి నుండి సంక్షేమ పథకాలు, దేశాభివృద్ధి, జీడీపీని వృద్ధి చేయడం, పెట్టుబడులను తీసుకురాకుండా కేవలం కులం, మతం పేరుతో దేవుళ్ళ రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని అటకెక్కిచ్చిందన్నారు.కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న నిరంకుశ విధానాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో తిప్పికొడతామని హెచ్చరించారు. అనంతరం రాయినిగూడెం సర్పంచ్ దోసపాటి స్వరూప భిక్షం, సర్పంచ్ బోయళ్ళ జ్యోతి అర్జునలను సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమల్ల రామస్వామి,దోసపాటి భిక్షం, బాహుబలి గూడుపు లక్ష్మయ్య పాల్గొన్నారు.



ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-తుంగతుర్తి


తుంగతుర్తి మండల నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏడుకొండలును శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొమ్ము జోహార్, నవీన్, విఠల్, జలంధర్, హరీష్, అశోక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకవీడు

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనేందుకు ఓటు నమోదు చేసుకోవాలని,నియోజకవర్గ కోఆర్డినేటర్ ,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మీసాల ఉపేందర్ కోరారు.శనివారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ నవంబర్ ఒకటి 2020 కంటే ముందు పట్టభద్రులైఉన్న ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటు వినియోగించుకోవాలంటే ఆన్‌లైన్‌లో కానీ,తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో ఫామ్ 18 తో ఓటర్ ఐడీ, ఆధార్‌కార్డ్, పాస్ ఫొటో, డిగ్రీ, డిప్లమో సర్టిఫికేట్, మొబైల్‌నెంబర్, ఈ మెయిల్ ఐడి,సంబంధించిన జిరాక్స్‌పత్రాలతో జనరల్ ఓటుహక్కు ఉన్న (సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన) మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ?గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించు కున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదన్నారు.అర్హత కలిగిన గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన ప్రతిఒక్కరూ తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు ఈ నెల 6 చివరి తేదీ అన్నారు. ఫారం-18 ను గడువు తేదీలోగా సంబంధిత ధృవీకరణ పత్రాలతో సహా మీ ఓటుహక్కు ఉన్న మండల తహసీల్దార్‌కు సమర్పించాలని కోరారు.



కొనసాగుతున్న జర్నలిస్టుల ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని చౌటుప్పల్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షకు సంఘీభావంగా " పిఏసిఎస్ వైస్ చైర్మెన్ చెన్నగోని అంజయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు కుక్కల నరసింహ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తప్పకుండా న్యాయం జరుగుతుందని విలేకరులకు భరోసానిచ్చారు. .ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎరసాని సతీష్ యాదవ్, తంబరేణి రవీందర్, కరంటోతు లింగనాయక్, బొమ్మ మల్లేష్, కొండమడుగు శ్రావణ్ కుమార్, మంచికంటి రమేష్ గుప్తా, ఆరుట్ల లింగస్వామి, తోనేశ్వర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని కొత్తగుండ్లపల్లి శనివారం, ప్రాథమిక పాఠశాల 2003-04 ఐదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఓఫంక్షన్‌హాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని గత స్మృతులను నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలుకప్పివిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోద విజయరాణి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ కోర్టు కేసులను వెంటనే పరిష్కరించాలి

- **రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి కే.శరత్**

నవతెలంగాణ-భువనగిరిరూరల్



పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము న్యాయమూర్తి ,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ జస్టిస్ కె.శరత్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టులో నిర్వహించిన జిల్లా న్యాయమూర్తుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ కేసుల పరిష్కార పనితీరు, పరిపాలన మొదలగు అంశాలపై సమీక్షించి తగు సూచనలను చేశారు. ముందుగా డీసీపీ ఎం. రాజేష్ చంద్రతో సమావేశమై జిల్లా వ్యాప్తంగా న్యాయస్థానములలో పెండింగులో ఉన్న క్రిమినల్ కేసులలో త్వరిగతిన విచారణ, ఇతర అంశాలపై చర్చించారు. ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జెండగె హనుమంత్ కే జెండగే, జాయింట్ కలెక్టర్ ఎ. భాస్కర్ రావు, రోడ్లు ,భవనముల జిల్లా ఈఈ శంకరయ్యతో కలిసి యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయనున్న నూతన కోర్టునకు తాత్కాలిక భవనం ,శాశ్వత నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి ఏర్పాటు, నూతన జిల్లా కోర్టుల భవనముల సముదాయ నిర్మాణానికి ఏర్పాటు చేసిన పది ఎకరాల భూమిలో తదుపరి చేపట్టనున్న చర్యలపై చర్చించారు. ఆ స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. భువనగిరి సబ్ జైలును సందర్శించారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వారి క్రిమినల్ కేసులలో అందచేస్తున్న న్యాయసహాయం, ఖైదీలకు జైలులో అందరుప్రస్తున్న వసతి సదుపాయాలు, సంక్షేమం అంశాలపై సమీక్షించారు. అనంతరం జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఉద్యోగుల డైరీని న్యాయమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి. కవిత, రామన్నపేట జూనియర్ సివిల్ జడ్జిలు ఎ.ప్రదీప్, ఎ.చందన, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్. సుమలత, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జ్ టి. మహతి వైష్ణవి, భువనగిరి ఏసీపీ వెంకట్ రెడ్డి, భువనగిరి రెవెన్యు డివిజనల్ అధికారి అమరేందర్, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి సిహెచ్.రాజశేఖర్ రెడ్డి, ఏజీపీ బి. కేశవ రెడ్డి,సీనియర్ న్యాయవాదులు, ఆలేరు న్యాయవాదులు శ్రీహరి, రాజిరెడ్డి, జి.స్వామి, డి.గణేశ్, డి.వీరస్వామి పాల్గొన్నారు.

5 నుండి ఇంటింటికి సీపీఐ(ఎం)

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్**

నవతెలంగాణ-భువనగిరి



ఈ నెల 5 నుండి 25వ తేదీ వరకు గ్రామ గ్రామాన జరిగే ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. .జహంగీర్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గ్రామాలలో అనేక స్థానిక సమస్యలు పేరుకుపోయాయన్నారు. జిల్లాలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లేక నాణ్యమైన వైద్యానికి జిల్లా ప్రజలు దూరమైనారని తెలిపారు. జిల్లాలో మూసి కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినడం, చిన్న నీటి కాలువలైన పిల్లాయిపల్లి, బునాదిగాని బొల్లెపల్లి కాలువల పనులు పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి అమలు గాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీగా అనేక పోరాటాలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించకుండా ఉండడం వల్ల ప్రజా సమస్యలు మరింత పెరిగాయన్నారు. ఇప్పటికీ గ్రామాలలో ప్రభుత్వ పథకాలు నోచుకోని అనేకమంది అర్హులు ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు మాసాలు గడుస్తున్న ఒకటి రెండు హామీలు అమలవుతున్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి అన్ని హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వ పరిపాలన ఉండాలన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కర్తవ్యంతో సీపీఐ(ఎం) ఈ నెల 5 నుండి 25 వరకు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించి ఉద్యమ విరాళాల సేకరిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి(బర్ల) ఈశ్వరమ్మ (75) వయోభారంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు గ్రామ ఎడ్ల సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఐదు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రె రమేష్, నకిరేకంటి ఎల్లయ్య, ఎడ్ల మల్లారెడ్డి, కాట్రేగు బాలనరసింహ, పర్నే మాధవరెడ్డి, కాకి లింగస్వామి, కురుమ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ సీటు కోసం సంజీవరెడ్డి ధరఖాస్తు

నవతెలంగాణ - భువనగిరి

తనకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గా సీటు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్లు భవనాలు, సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు లోక్ సభ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పెద్దలు తనకు భువనగిరి లోక్ సభ సీటు కేటాయించితే భువనగిరి సీటు అత్యదిక మెజారిటీ తో గెలిచి కానుక గా ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ పున:నిర్మాణానికి లక్ష విరాళం

నవతెలంగాణ -బీబీనగర్

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల లక్ష్మీనారాయణ స్వామి ఆలయ రాజగోపురం , విమాన గోపురం పున:నిర్మాణనికి వెంకిర్యాల వాస్తవ్యులు చెరుకు ధనుంజయ గౌడ్ , ఎన్ఎఫ్‌సీ శైలజ వర్ష, సాయి, చరణ్ కుటుంబ సభ్యులు 1,00,116 రూపాయలను ఆలయ చైర్మెన్ రచనల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసుల దంపతులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అశోక్ కుమార్ గుప్తా, డబ్బికా రాజేశ్వర్, యాఖరి యాదగిరి, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాథ చార్యులు, ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా, రమాదేవి, బూరుగుపల్లి నరసింహ, సాగర్, జంగా అంజయ్య యాదవ్, కోడం స్వామి, ఆర్గనైజర్ మడుగు రాకేష్, దేవులపల్లి హనుమాన్, టంగుటూరి భరత్, చెరుకు కుమార్ గౌడ్, చెరుకు బాలరాజు గౌడ్, ఇస్తారి యాదవ్ పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ స్థానానికి ఉపేందర్ రెడ్డి దరఖాస్తు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం హైదరాబాదులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గా దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులకు మార్చని నేమ్ ప్లేట్ బోర్డులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్




తెలంగాణ రాష్ట్ర జూన్ 2వ తేదీ 2014న సిద్ధించి, దాదాపు 10ఏండ్లు కావస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఆర్టీసీ అధికారులు మాత్రం, ఆర్టీసీ బస్సులకు ఏపీ ఆంధ్రప్రదేశ్ నెంబర్ ప్లేట్ తొలగించి తెలంగాణ టీఎస్ నెంబర్ పేట్ పెట్టాల్సి ఉండగా అసంగతి మరిచారు. పదేండ్లు కావస్తున్నా నెంబర్ లిప్లేట్లు మార్చకపోవడంతో, తెలంగాణ ఉద్యమకారులు, స్వరాష్ట్ర అభిమానులు వెంటనే ఏపీ నెంబర్ ప్లేట్ తొలగించి టీఎస్ నెంబర్ ప్లేట్ ఆర్టీసీ బస్సులకు, ఇతర వాహనాలకు ఉండే విధంగా చర్యలు తీసుకొని , వాహనాలకు టీఎస్ నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణా నిలుపుదల చేయాలని ఎమ్మెల్యేకు బహిరంగలేఖ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిజంగా మీకు విలువలు ఉంటే వెంటనే ఆలేరులో అక్రమ ఇసుక రవాణా బెల్ట్ షాపులను నిషేదించాలని శుక్రవారం వాట్సాప్ గ్రూప్‌లలో బహిరంగ లేక విడుదల అయింది. రాకజకీయ గురువులైన కోమటిరెడ్డి బ్రదర్స్ వారి నియోజకవర్గంలో సంపూర్ణ మద్య నిషేధం పాటించిన గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తున్నారు. అదే సమయం లో మీ పార్టీ ఎమ్మెల్యే ఉమ్మడి నల్లగొండలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడం లో ప్రముఖ పాత్ర వహిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వారి నియోజకవర్గం లో ఒకరు ఇసుక పై మరొకరు బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపి నియంత్రణ చేశారు. మరి మీ నియోజకవర్గం లో ప్రస్తుతం మీ పార్టీ నాయకులు ఆలేరు పెద్దవాగు (బిక్కేరు వాగును) రోజుకు వందల ట్రాక్టర్ లలో ఇసుక రవాణా చేస్తూ ఆలేరు రైతుల పాలిట శాపంగా మారి మీ పార్టీ నాయకులు లక్షల్లో సంపాదించుకుంటున్నారు. దీని పైన ఒక ఎమ్మెల్యే గా మీ వైఖరి ఏమిటి, అక్రమ రవాణాకు మీ అనుమతి వున్నట్టే ,ఆలేరు ప్రజలు భావిస్తున్నారని , వెంటనే అక్రమ ఇసుక విచ్చల విడిగా నడుస్తున్న బెల్ట్ షాపుల మూసివేత కోసం త్వరగా మీరు స్పందించి చర్యలు తీసుకోవలని పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు, ఆలేరు రైతులు కోరుతున్నారు.



16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి



ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కోరారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్మికుల ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఆఫీసులో డీపీఓకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 44చట్టాలను మార్చి నాలుగు కోడ్‌లు విభజించి వారి హక్కులను కాలరాసిందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు అనేక పోరాటాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ మండల కన్వీనర్ రెడ్డబోయిన ఐలయ్య పాల్గొన్నారు.

సీఐ వెంకటేశ్వర్లుకు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రం చెందిన పేరిక కుల సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక సీఐ ఎస్.వెంకటేశ్వర్లు ను స్వాగతిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరిక సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోట సుధాకర్, గోదాసు పృథ్వీరాజ్, పట్టణ అధ్యక్షుడు లెంకల ప్రవీణ్, గోదాసు సుగ్రీవులు, బాల్తు నాగయ్య, కోట విజయ వెంకన్న, బుర్రి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ గౌడ్ అవినీతిపై విచారణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ అవినీతి జరిపినట్లు, ఆ గ్రామ నాయకులు సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఎల్లంల జంగయ్య యాదవ్ దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శనివారం శ్రీ పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుమతి, ఎండోమెంట్ అధికారి నరేందర్ రెడ్డి సమక్షంలో గర్భగుడిలో విచారణ జరిపారు. త్వరలో నివేదికను పై అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కంబాలపల్లి బిక్షపతి యాదవ్, మట్ట శంకర్ బాబు, ఎల్లంల వెంకటేష్ యాదవ్, జిట్టా అశోక్ రెడ్డి, బత్తిని సుధాకర్ గౌడ్, మట్ట బాలకృష్ణ గౌడ్, మట్ట సైదులు గౌడ్, సురూపంగా నరసింహ, సురూపంగా కిష్టయ్య, ఏల్లంల నరసింహ పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా సలహా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట



నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా సలహా కమిటీ సభ్యుడిగా రామన్నపేట పట్టణానికి చెందిన యువ నాయకులు దావులూరి అజయ్‌ని నియమిస్తూ ఈ మేరకు కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా దావనూరు అజయ్ మాట్లాడుతూ జిల్లాలో యువత వికాసం కోసం వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

నవతెలంగాణ-బీబీనగర్



గ్రామాల అభివృద్ధికి సంబంధించి పనులను గుర్తించి ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని జిల్లా స్థానిక సంస్థలు కలెక్టర్ జి వీరారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం నాడు బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో భూమి అభివృద్ధి పనులు ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన కూలీలతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ద్వారా పడే పనులను కూలీలకు గరిష్ట వేతనం వచ్చే పనులను గుర్తించాలని అన్నారు. అర్హత కలిగిన వారికి పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని అలాగే వేతనం సంబంధించి కూలీలకు పేస్లిప్లను సకాలంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీఓ స్వాతి, ఏ పి ఓ కళావతి, పంచాయతీ కార్యదర్శి వేణు, టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో ఫ్రూట్స్ డే ఫెస్టివల్

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో శనివారం ఫ్రూట్స్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగి చిన్నారి విద్యార్థులు వివిధ రకాల ఫలాలను ప్రదర్శించారు. పండ్లలో ఉన్న పోషక విలువల గురించి విద్యార్థులు వివరించారు. మనిషి ఆరోగ్యంలో ఫలాల ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థుల విజ్ఞాన యాత్రలో భాగంగా నారాయణపురం మండలంలో గల బయో డీజిల్ ప్లాంటును సందర్శించారు. బయో డీజిల్ తయారీ విధానం, భవిష్యత్తులో ఉపయోగాల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ -వలిగొండ

మండలంలో క్రీడాకారుల సౌకర్యం కోసం మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో స్టేడియంకు కావాల్సిన స్థలాన్ని గుర్తించి మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానమన్నారు. లోతుకుంట గ్రామంలో స్టేడియం నిర్మాణానికి అవసరమైన స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఏ అధ్యక్షుడు కొండూరు బాలరాజు, గంజి చండీ ప్రసాద్, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కూర శ్రీనివాస్, యానాల సత్యనారాయణ రెడ్డి, స్వామి రాజ్, పిట్టల రాజు, ఐటిపాముల ప్రభాకర్, కాటేపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ సీఐకి సన్మానం

నవతెలంగాణ-రాజాపేట

యాదగిరిగుట్ట రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాలరావు ను శనివారం కాంగ్రెస్ రాజపేట మండల కాఅధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

చామల కిరణ్‌కు టికెట్ కోరుతూ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి బోనగిరి పార్లమెంటు టికెట్ కేటాయించాలని కోరుతూ ఆలేరు మండలం రాఘవపురం ఎంపీటీసీ, ఆరే ప్రశాంత్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బిక్షపతి, భరత్‌తోకలిసి శనివారం,శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున భువనగిరి ఎంపీ టికెట్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి కేటాయించాలని, భువనగిరి నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీతో ఆయనను గెలిపించాలని, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నామని తెలియజేశారు.

ఏఈఓ నారాయణకు ఘన సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలో వ్యవసాయ శాఖలో ఏఈఓగా చక్కటి విధులు నిర్వర్తించిన నారాయణ ప్రమోషన్ కోసం చదువుకునేందుకు సెలవుపై వెళుతుండగా శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. రైతు వేదిక భవనంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ శాలువలతో సత్కరించారు. ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రేగు సిద్ధులు, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, ఠాగూర్ స్వరణ్ పాల్ సింగ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన డీసీఎం

నవతెలంగాణ-బొమ్మలరామరం

డీసీఎం అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన సంఘటన మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రం నుండి వస్తున్న డీసీఎం రామలింగంపల్లి మూలమలుపు దగ్గర అదుపుతప్పి ఇంటి గోడను ఢీ కొట్టింది.ఈ ఘటనలో ఇంటిలో ఉన్న బత్తిలి ప్రమీలకు, డీసీఎం డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. .సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

దూపదీప నైవేద్య అర్చక సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రాజపేట

దూపదీప నైవేద్య అర్చక సంఘం సర్వసభ్య సమావేశం యాదగిరిగుట్ట కాలసర్ప దేవాలయంలో శనివారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర మాట్లాడుతూ రాష్ట్రంలోని దాదాపు 6500 మంది ధూపదీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం సంబంధించి ఇతర అంశాలపై ఏకమై సాధించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారా చార్యులు ,జిల్లా కోశాధికారి నిమ్మల అమలేశ్వర్, జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ, మణికంఠ శర్మ , ఇంగువ పవన్ కుమార్ శర్మ , మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికీర్తి అమరేశ్వర శర్మ, రాష్ట్ర మాజీ ప్రచార కార్యదర్శి వల్లంబట్ల శ్రీనివాస శర్మ, ఆలేరు మూటకొండూరు మండల అధ్యక్షుడు మణికంఠ శర్మ, ఆత్మకూరు, మోత్కూరు, అడ్డగుడురు మండలాల అధ్యక్షుడు కాశీ వెంకటేశ్వర శర్మ, గుండాల మండల అధ్యక్షుడు వేణుగోపాల చార్యులు, వలిగొండ మండల కార్యదర్శి ,రామన్నపేట ఇన్చార్జి మంచోజు చంద్ర శేఖరచార్యులు, బొమ్మల రామారం మండల అధ్యక్షుడు గుండు గిరిధర్ శర్మ మండల ఇన్‌చార్జి హరికీర్తి వేణుగోపాల శర్మ ,జోషి పవన్ శర్మ పాలోజు పరిపూర్ణ చార్యులు, కొండూరు విశాలాక్షి, కాలసర్ప దేవాలయం చైర్మన్ సత్యనారాయణ గౌడ్ జిల్లా అర్చకులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల లోని బొందుగుల గ్రామానికి చెందిన కాల్లూరి వెంకటేష్ తండ్రి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబానికి శనివారం బీజేపీ గ్రామ శాఖ తరపున 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యం నగేష్, వీరయ్య, చాపురం శ్రీశైలం, శ్రీను, సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.


సాధన విద్యాలయంలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని సాధన ఉన్నతపాఠశాలలో సపరిపాలనా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో అలరించారు. వివిధ పాఠ్యాంశాలను సంబంధించిన చిత్రపటాలు, బోధన పరికరాలు చేసుకొని ప్రయోగ పద్ధతిలో తమ తోటి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో పాఠశాలకు వచ్చి పర్యవేక్షించారు. ప్రధాన ఉపాధ్యాయులుగా ఏ. నక్షత, వి. మనోజ్, మండల విద్యాశాఖ అధికారిగా ఎస్. అక్షిత, జిల్లా విద్యాధికారిగా ఆర్ కీర్తన, ఆర్డిడిగా బి కీర్తన, జిల్లా కలెక్టరుగా డి. సంధ్య, జెయింట్ కలెక్టరుగా డీ. చరణ్ తేజ్, ఎమ్మెల్యేగా బి విష్ణు వర్మ, అకాడమిక్ డైరెక్టర్ గా ఏ. శివశంకర్ పాత్రలు పోషించారు.ఈ సందర్భంగా సాధన హైస్కూల్ కరస్పాండెంట్ జిట్టా. ధనాప్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైనదన్నారు. అన్ని రకాల వృత్తులను తయారు చేసేది ఉపాధ్యాయులే అని తెలిపారు, విద్యార్థులు ఉపాధ్యాయుల వృత్తికి వన్నె తెచ్చి విధంగా పాత్రలు పోషించారని పెర్కొన్నారు. ఉపాధ్యాయ పాత్రలతో బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు బహుకరించి అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల జిన్సిపల్ జిట్టు. సంగీతగారు, ఎం. వెంకట్ రెడ్డి, పి.రవి, ఏ. స్వప్న, సి హెచ్. భవాణి, ఉపాధ్యయ బృందం పాల్గొన్నారు.

డాక్టర్ కూరేళ్లకు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట



ఇటీవల కేంద్ర ప్రభుత్వం రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ కవి, కూరేళ్ల విఠలాచార్యకు అత్యున్నత పద్మశ్రీ అవార్డు ప్రకటించడంతో బీఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ శనివారం వెల్లంకి గ్రామంలో సమితి ఆధ్వర్యంలో విఠలాచార్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు కలిమెల నర్సింహ్మా, బుంగ యాదయ్య, మాజీ ఎంపీటీసీ కూరేళ్ల నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఫిబ్రవరి 04. 2024 | www.navatelangana.com

స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-చండూరు

మండలంలోని బంగారుగడ్డ గ్రామంలోని పాండురంగారావు ఫౌండేషన్ ద్వారా పదవి తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం మర్రిగూడ మండలానికి చెందిన ఆ సంస్థ ఫౌండేషన్ అధ్యక్షులు పాండురంగారావు, కస్తాల వెంకన్న స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రామలింగయ్య మాట్లాడుతూ, స్టడీ మెటీరియల్ అందించడం చాలా సంతోషకరమన్నారు. ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని పదవ తరగతికి పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలన్నారు. ఈ స్టడీ మెటీరియల్ అందించిన ఫౌండేషన్ అధ్యక్షులు సభ్యులు పాండురంగారావు, వెంకన్నను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జీనత్ సాజిదా, నేతకాని నరేష్ ఆశ్రిత పాల్గొన్నారు.

శాఖాధిపతులకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూలో నూతనంగా ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య వసంత, సీఓఈ డా జి.ఉపేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఎంజీ యూనివర్సిటీలో వారిని కళాశాలల ప్రిన్సిపాల్‌లు సన్మానించారు.



ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ కె అరుణప్రియ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, పండరయ్య, సైదులు, నరసింహ, డా మాధురి, రూప, తిరుమల, డా శంకరాచారి, సత్తిరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

గంజాయి నిషేధం కోసం పోలీస్ యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

- మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలి
- ఆకతాయిలా ఆగడాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ- నల్గొండ టౌన్



నల్లగొండ జిల్లాలోని గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవిస్తున్న "ఆకతాయిల ఆగడాల" పై సమగ్రమైన విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఐద్వా (అఖిల భారత ప్రజతంత్రమహిళా సంఘం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎస్పీ చంధనా దీప్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇయు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి, డ్రగ్స్ ప్రభావానికి యువత రోజు రోజుకు విపరీతంగా బానిసలు అవుతున్నారన్నారు. ఆకతాయిలు మత్తు పదార్థాల వ్యసనాలకు లోనై పార్కులను,రైల్వే స్టేషన్,పానగల్ చెరువు, బైపాస్ రోడ్డు,పట్టణ సరిహద్దు ప్రాంతాలలోని ప్రేమ జంటలను,యువ స్త్రీలను టార్గెట్ గా చేసుకొని మాటువేసి దాడులు చేస్తూ బెదిరిస్తూ డబ్బులు, స్త్రీల పై ఉన్న బంగారమే టార్గెట్ గా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు.తలొగ్గని అబ్బాయిల,అమ్మాయిల మొబైల్ ఫోన్ లు లాక్కొని,వీడియోలు తీస్తూ బలత్కారంతో సెక్సువల్‌గా అనుభవిస్తున్నారని ఇంతటి దుర్మార్గాలకు ఒడిగడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నంద్యాల నరసింహారెడ్డి కాలనీలో నల్లగొండ టూ టౌన్ పోలీసులు ఆధీనంలోకి తీసుకున్న యువకులను పరిశీలిస్తే గంజాయి డ్రగ్స్ కు బానిసలై ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు అనేది స్పష్టం అవుతుందన్నారు. గతంలోనూ నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం,గోపాలాయపల్లి వేణుగోపాలస్వామి గుట్ట పరిధిలో ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు.జన సందర్శన తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకొని ప్రేమ జంటలనే లక్ష్యంగా పెట్టుకొని ఈజీ మనీ కి అలవాటు పడి సైకో ల్లాగా తయారై ఎంతటి దారుణాలకైనా ఒడిగడుతున్నారన్నారు. ఇలాంటి ఘటనలకు ప్రధాన కారణం గంజాయి లాంటి మత్తు పదార్థాలేనని ఐద్వా భావిస్తుంది. మహిళలనే టార్గెట్ గా పెట్టుకొని వికృత చేష్టలకు పాల్పడుతున్న ఆకతాయిలపై కఠినమైన చట్టాలను నమోదు చేసి త్వరతగతిన శిక్ష పడేలా చొరవ చూపాలని జిల్లా ఎస్పీ ని కోరారు.నల్లగొండ జిల్లాలో గంజాయి నిషేధంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి లాంటి మత్తు పదార్థాల మూలాలను ఛేదించి మహిళల హక్కులను పరిరక్షించాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఎస్పీని కలిసిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మీ,ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి,మేకల వరుణ,బొల్లెపల్లి మంజుల,తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టకు పునర్వైభవం తీసుకొస్తాం

- స్వామివారికి, భక్తులకు సేవ చేద్దాం
- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- వ్యాపార సముదాయ పత్రాలు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్టకు పునర్ వైభవం తీసుకొస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణం రెడ్డి సత్రంలో యదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో షాపులు కోల్పోయిన బాధితులకు న్యూ బస్టాండ్ వద్ద నిర్మంచిన షాపులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లబ్దిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేండ్ల నుండి లబ్దిదారులకు గుండం దగ్గర షాపులు కేటాయించిన కానీ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో గత రెండు నెలల కింద నన్ను సంప్రదించారన్నారు. కచ్చితంగా షాపులు కోల్పోయిన వాళ్లందరికీ షాపులు ఇస్తా అని మాట ఇచ్చి ఈరోజు 139 మందికి షాపులు అలాట్ చేస్తామన్నారు. ఇంకా మిగిలిన వారికి షాపులను 15, 20 రోజులలోనే పునరుద్ధరించి అన్ని షాపులు నడిచే విధంగా కార్యచరణ చేస్తామన్నారు. ఇంకా కొంతమందికి షాపులు రాలేదు వారి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సంబంధిత ఆర్డీవో, కలెక్టర్ తో మాట్లాడి వాళ్లకు కూడా షాపులు ఇస్తామని మాట ఇస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధి లో షాపులు కోల్పోయిన వారికి పత్రాలు ఇవ్వటం శుభపరిణామం అన్నారు. మిగిలిన వారికి తొందర్లనే పత్రాలు ఇస్తామన్నారు. షాపుల్లో మిగిలిన సౌకర్యాలు ఏర్పాటు చేసి షాపులు ప్రారంభం చేసుకుందామన్నారు. లక్ష్మీ నరసింహ స్వామికి, లక్ష్మీ నరసింహ సేవకు వచ్చే భక్తులకు సేవ చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధా మహేందర్ గౌడ్, జడ్పిటిసి తోటకూర బీరయ్య, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గౌలికర్ అరుణ, తాళ్లపల్లి నాగరాజు, భరత్ గౌడ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, బాబా, బందారపు బిక్షపతి గౌడ్, బూడిద భాస్కర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనులు ఒక ప్రణాళిక ప్రకారం లేవు

యాదాద్రి కొండపైన పర్యటించిన ప్రభుత్వ విప్

గత ప్రభుత్వం యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా అవి ఒక ప్రణాళిక ప్రకారం లేవు అని ప్రభుత్వ విప్, అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని బీర్ల ఐలయ్య శనివారం రోజు ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ఆవరణలో పర్యటించారు. గత ప్రభుత్వం యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా అవి ఒక ప్రణాళిక ప్రకారం లేవు అని అన్నారు. దీని ద్వారా భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. కొండపైన భక్తులకు కావాల్సిన మౌలిక సౌకర్యాలల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసి కొండపైన పర్యటించి పలు విషయాలు తెలుసుకున్నారు. ప్రధానంగా భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టాలి అంటే కొబ్బరికాయలు కొట్టే స్థలం లేదన్నారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టడానికి స్థలం ఏర్పాటు చేయాలని, మెట్ల దారిలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా షెడ్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మూత్రశాలాలను పెంచి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, తాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని, అదేవిధంగా భక్తులు నిద్రచేయడం కోసం డార్మెంటెట్ హల్ కోసం స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రామకృష్ణారావు, బందరపు బిక్షపతి గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, భరత్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేకుంటే కఠినచర్యలు తప్పవు

- అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించిన అధికారులు
- ఆర్అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ సీఈ సతీష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రోడ్డు పనుల్లో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ సీఈ పి.సతీష్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని కోదాడ-జడ్చర్ల నేషనల్ హైవే ఆర్అండ్‌బీ రోడ్ల పనులను రామచంద్ర కూడా వద్ద పరిశీలించారు.బిట్స్ వన్, లోతు, దాంబర్ వాడకంపై శాంపిల్స్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే కింద చేపట్టిన ఆర్అండ్‌బీ రోడ్లు నాణ్యతా ప్రమాణంగా ఉండాలని సూచించారు.నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని చెప్పారు.ఇటీవల సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వెల్దండ-మునగాల రోడ్డు పరిశించగా నాణ్యత లేదని తేలిందని ఆ కాంట్రాక్టర్‌తో మళ్లీ నాణ్యతతో రోడ్డు వేయించామని చెప్పారు. మిర్యాలగూడ పట్టణంలో నేషనల్ హైవే కింద రూ.13 కోట్లు మున్సిపాల్ నిధుల మంజూరు కాగా రూ.9 కోట్లతో కిలోమీటర్నర ఆర్ అండ్ బీ రోడ్లు నిర్మించామని తెలిపారు. వాటిలో నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.డివైడర్ కి ఇరువైపులా 35 ఫీట్లు రోడ్ల నిర్మిస్తున్నామని, ఆ తర్వాత ఫుట్‌ఫాత్ వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.నల్లగొండలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించామని భువనగిరిలో కలెక్టరేట్ నిర్మించామని తెలిపారు వీటి నిర్మాణంలో నాణ్యతలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ పుల్లాదాసు, ఈఈ శ్రీనివాస్‌కుమార్, నేషనల్ హైవే ఈఈ యుగంధర్, డీఈ నర్సింహారావు, నేషనల్ హైవే డీఈ బాలునాయక్, జేఈ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాల రద్దును ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

త్యాగాలతో పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాల రద్దు ఉపసంహరించుకోవాలని, నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికుల హక్కులను అనిచి వేస్తున్నారని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. మండలం శర్బనాపురం గ్రామంలో శనివారం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మికులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. సమ్మె హక్కును కాలరాస్తూ పిఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు.పెట్టుబడిదారుల లాభాల కోసం తిరిగి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని, కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలోని కార్మిక రైతు వ్యవసాయ కూలీలు సామాన్య ప్రజలు కీలకమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంతకాల సేకరణ చేస్తామని, కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వెనుకకు తీసుకోకపోతే 2024 ఫిబ్రవరి16 న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందుల్లో పాల్గొంటున్నామని తెలియజేస్తూ నిరసనలు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సంగీరాజు, గ్రామ సేవకులు బొమ్మల రామ్ చంద్రు, గ్రామపంచాయతీ కార్మికులు, జహంగీర్ ,సైదాపురం నాగరాజు, సుధగాని పరశురాములు తదితరులు పాల్గొన్నారు.





16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-చౌటుప్పల్

బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో సీఐటీయు పరిశ్రమల యూనియన్ కార్మికులతో ఎమ్.డి.పాషా అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. సమ్మె పోస్టర్లను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుంది తప్ప పేదలు, కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలపై ఈ నెల 16న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్‌కేఎం), రైతుసంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.డి.పాషా, మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, నాయకులు యాదయ్య, కృష్ణ, శ్రీను, సత్యం, రాఘవరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.



పీఏసీఎస్ డైరెక్టర్ గా చేతరాజు సైదులు ఎంపిక

నవతెలంగాణ-నకిరేకల్

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తాటికల్ లో ఖాళీగా ఉన్న డైరెక్టర్ స్థానానికి ఒగోడు గ్రామానికి చెందిన చేతరాజు సైదులు ను మెజార్టీ సంఘం డైరెక్టర్లు ఎన్నుకున్నట్లు పీఏసీఎస్ సీఈవో పాతూరి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. పీఏసీఎస్‌లోని మూడో వార్డు నడిగూడెం, ఒగోడు గ్రామాల నుండి నాడు ఎన్నికలలో గెలిచిన డైరెక్టర్ రాచకొండ సునీల్ రాజీనామా చేయడంతో గత మూడు సంవత్సరాలుగా ఈ స్థానం ఖాళీగా ఉందన్నారు. శనివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశానికి 11 మంది డైరెక్టర్లు హాజరు కాగా నూతన డైరెక్టర్‌గా సైదులు నకిరేకంటి నరేందర్ సూచించగా సామ సత్తిరెడ్డి బలపరిచారు. మిగిలిన ఐదుగురు డైరెక్టర్లు ఆమోదం తెలిపినట్లు వివరించారు. సంఘం మెజార్టీ డైరెక్టర్ల ఆమోదంతో సైదులు ఎన్నిక జరిగినట్లు చెప్పారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ సైదులు ను ఆ సంఘం వైస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, డైరెక్టర్స్ నకిరేకంటి నరేందర్, బచ్చుపల్లి భుజంగారావు, సామ సత్తిరెడ్డి, నూకల యశోద, బొప్పని సరోజ, జిల్లా నరసయ్య శాలువా కప్పి సన్మానించారు.



చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం చలో ఢిల్లీ

నవతెలంగాణ-నకిరేకల్

చట్టసభలలో బీసీల వాటా సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఈ నెల 7, 8, 9 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పార్టీ బిక్షపతి గౌడ్ తెలిపారు శనివారం నకిరేకల్ పట్టణంలో చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్ కోటా, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు, కేంద్ర ప్రభుత్వ కేబినెట్లో ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, బీసీ విద్యార్థులకు 100శాతం ఫీజు రీయంబర్స్మెంట్, జాతీయ స్థాయి ఓబీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 7వ తేదీన న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా యూత్ అధ్యక్షుడు జేల్లా కుశలవ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కొంగరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదల చేసి తాగు, సాగునీటి సమస్య తీర్చాలని రైతులు ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



మేజర్ల ద్వారా నీటి విడుదల చేసి తాగు, సాగునీటి సమస్యలు తీర్చాలని మండలంలోని తక్కెలపాడు, దుబ్బతండా,మైనం వారి గూడెం,జగ్గుతుండా, తాటిచెట్టు తండా రైతులు మేజర్ల వద్ద శనివారం ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఈశ్వర్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో భూగర్భజలాలు తగ్గడంతో త్రాగు, సాగునీటి కొరత నెలకొందన్నారు. గ్రామాల పరిధిలో భూగర్భజలాలు నిల్వ చేసుకోవడానికి కుంటలు,చెరువు లేకపోవడం వల్ల నీటి కొరత నెలకొందన్నారు.అధికారులు నీటి అవసరాల కోసం దిగువకు నీటిని తరలిస్తున్నారు తప్ప సాగర్ ఎడమ కాలు వెంట ఉన్న ప్రజల నీటి తిప్పలను గుర్తించడం లేదన్నారు. వెంటనే ప్రజల అవసరాలను గుర్తించి నీటి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అనంతగిరి మండలంలో శాంతినగర్ గ్రామానికి, కోదాడ మండలంలో రెడ్లకుంట గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరు చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శాంతినగర్ దగ్గర పాలేరు వాగుకు కుడివైపున ఉత్తమ్ పద్మావతి స్కీం రూ.5.30 కోట్లతో మంజూరు చేశామని పేర్కొన్నారు.రెడ్లకుంట దగ్గర పాలేరువాగుకు కుడి వైపున రెడ్లకుంట స్కీం రూ.47.64 కోట్లతో మంజూరు చేశామన్నారు.ఉత్తమ్ పద్మావతి స్కీం కింద కొత్తగూడెం మేజర్ , చివరి భూములు 5000 ఎకరాలు పారుతాయన్నారు.అనంతగిరి, కోదాడ మండలాల పరిధిలోని గొండ్రియాల, కొత్తగూడెం, బొజ్జగూడెంతండా, మొగలాయికోట, శాంతినగర్, తమ్మరబండపాలెం, తిరుఅన్నారం, చిమిర్యాల, లక్కారం, నల్లబండగూడెం గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రెడ్లకుంట స్కీం కింద రెడ్లకుంట మేజర్ చివరి భూములు 4460 ఎకరాలు పారుతాయని తెలిపారు.ఈ స్కీం ద్వారా కోదాడ మండలంలోని రెడ్లకుంట, నల్లబండగూడెం, కాపుగల్లు గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.



పనిఒత్తిడికి గురి చేస్తున్నారంటూ జూనియర్ అసిస్టెంట్ నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



తీవ్రమైన పనిఒత్తిడికి గురి చేస్తున్నారని ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ సీహెచ్ పావని శనివారం ఎస్ఎస్పీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.డివిజన్ 3 కార్యాలయంలో తాను జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నానని, పైఅధికారులైన సూపరింటెండెంట్ వెంకట్‌రాములు, డీఏఓ లక్ష్మీబాయి, ఈఈ లక్ష్మణులు పనిఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పని చేయకపోతే ఉద్యోగంలో పర్మినెంట్ చేయనని బెదిరిస్తున్నారని తెలిపారు.సెలవులు సైతం మంజూరు చేయడం లేదని, గట్టిగా అడిగితే ఎస్ఈకి సరెండర్ చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు.నా సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని నీటిపారుదల సర్కిల్ పరిరక్షణ ఇంజనీర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



ఈనెల 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. శనివారం జీపి కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో రాములకు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్మిక చట్టాలమార్పు నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలన్నారు. దేశసంపదను కార్పొరేటర్ సంస్థలకు దోచిపెట్టే విధానాన్ని మానుకోవాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ,హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ సంఘాల పిలుపు మేరకు నిర్వహించే దేశవ్యాప్తంగా విజయవంతం చేసేందుకు కార్మికులు, అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఉస్మాన్, జనగాం లక్ష్మయ్య,ఆర్ క్రాంతి, అంతటి లింగస్వామి, ఏర్పుల సైదులు, రేవన పెల్లి లక్ష్మయ్య వీరస్వామి, సుశీల, మంగమ్మ పద్మ మహేష్, బద్దు తదితరులు పాల్గొన్నారు.

భారత్ హై స్కూల్ లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ వద్దగల భారత్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం)లో శనివారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి కరస్పాండెంట్ మొహమ్మద్ ఖాన్ డీన్ చాందిని మేడం ప్రశంసలు పొందారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు చేతిలో పుస్తకాలను పట్టుకొని తరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాల బోధించినతీరు ఆకట్టుకుంది. ప్రతి విద్యార్థి విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా తమ బాధ్యతలను అద్భుతంగా వ్యవహరించారు. భారతదేశం ప్రధానిగా మదార్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అఫ్రిన్, నల్లగొండ జిల్లా కలెక్టర్ అఫీఫా, ప్రతి ఒక్కరు తమ పదవులో ఒదిగిపోయారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఐఎంఏ నీలగిరి,డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ జువాలజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినిలకు క్యాన్సర్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో మంచి అలవాట్లను చేసుకొని తద్వారా ఏ ఎలాంటి రోగాల బారిన పడకుండా విద్యార్థులు ఉండాలని కోరారు. ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ఆహార అలవాట్లు, సరైన వ్యాయామం, తగిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా ఎలాంటి రోగాలనైనా రాకుండా చేసుకోవచ్చని తెలిపారు. ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ ఎం సందీప్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా స్త్రీలలో వచ్చే సర్వికల్, బ్రెస్ట్ క్యాన్సర్‌లపై జాగ్రత్తలు, సూచనలు లక్షణాల గురించి వివరించారు. ప్రథమ స్థాయిలోనే ఈ క్యాన్సర్ మహమ్మారిని గుర్తించినట్లయితే తగినచికిత్స తీసుకోవడంద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ విశ్వ జ్యోతి, డాక్టర్ శ్రీనివాసరావు, గ్రంథాలయ శాస్త్రవిభాగం అధిపతి డాక్టర్ సుంకరి రాజారామ్, జువాలజీ శాస్త్ర విభాగ అధ్యక్షుడు డాక్టర్ నరేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, దేవవాని, అధ్యాపకులు స్వామి, మంజుల, జ్యోతి, అరుణ అపర్ణ, వనజ, మిస్కిన్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణానికి రూ .10 లక్షలివ్వాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు

నవతెలంగాణ-కేతెపల్లి



అర్హులైన పేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న వెంకులు డిమాండ్ చేశారు.శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మండలంలోని పేద ప్రజలందరికీ పెరుగుతున్న ధరలకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలివ్వాలన్నారు . సుమారు 20 సంవత్సరాలుగా ఇంటి స్థలాలు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు సంసారం చేస్తున్న పరిస్థితి ఉందని చెప్పారు .అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండలనాయకులు వంగూరువెంకన్న, సైదులు, సౌదయ్య అశోక్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో తమ స్థైర్యాన్ని కోల్పోవద్దని సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. . శనివారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో తెలంగాణ హైకోర్టు న్యాయవాది భరత్ చంద్ర అభ్యర్థన మేరకు, ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, ఎగ్జామ్ స్టేషనరీని ప్రిన్సిపాల్ కె.కె.జయరాజన్‌తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు ఆసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు. ఈ ఏడాది ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో 10గ్రేడ్ సాధించిన ప్రతి లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థికి తమ సంస్థ ద్వారా రూ.2000 నగదు పారితోషికం, మెమెంటో, పతకం చొప్పున అందజేయనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఫిబ్రవరి 04, 2024 | www.navatelangana.com

భువనగిరి ఎంపీ టికెట్‌కోసం కుంభం కీర్తి రెడ్డి దరఖాస్తు

నవతెలంగాణ - భువనగిరిరూరల్



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్ లో కేకేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ యువ పారిశ్రామికవేత్త కుంభం కీర్తి రెడ్డి శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, శిరీష్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి , బొల్లా శ్రీనివాస్, పాశం సత్తిరెడ్డి, ఎండి అవేస్ చిస్తీ, చిక్కుల వెంకటేష్ , పకీర్ కొండల్ రెడ్డి, ఎండి మజాహర్, చిన్నం శ్రీనివాస్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పాశం శివానంద్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఖమ్మం నుండి వయా నాయకన్‌గూడెం, నడిగూడెం,బేతవోల్ మీదుగా మిర్యాలగూడ వరకు బస్సు సర్వీస్ సౌకర్యం కల్పించాలని జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్మెన్ బాణాల కవిత నాగరాజు జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికను కోరినట్టు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పరిషత్ సర్వసభ సమావేశంలో ఆమె రోడ్డు రవాణా సంస్థ వారిని కోరడంతో అందుకనుగుణంగా వారు స్పందించారు.సభ్యులంతా చప్పట్ల ద్వారా హర్షం వ్యక్తం చేశారన్నారు.బస్సు సౌకర్యం కల్పించడం వలన నడిగూడెం, బరాఖత్‌గూడెం, పోలేనిగూడెం,బేతవోలు, రాయనిగూడెం పరిసర ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో హాస్పటల్ రీత్యా వ్యాపార రీత్యా ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని కోరినట్టు తెలిపారు.

వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని రైతుసంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేశ్, జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు విమర్శించారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 కేంద్రబడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్టు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ.1,17,528.79 కోట్లు మాత్రమేనన్నారు. వ్యవసాయరంగఅభివృద్ధికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆర్థిక మంత్రి పదే పదే బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పినా వాస్తవ బడ్జెట్‌లో అందుకు సంబంధించిన కేటాయింపులు చేయకపోగా కార్పొరేట్లకు వ్యవసాయరంగాన్ని కట్టబెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు. దేశం బాగుకు పేదలు, యువకులు, మహిళలు, రైతులు మాత్రమే కీలకమని చెప్తూ రైతులకు అనేక లాభాలు, రాయితీలు కల్పించినట్టు



బడ్జెట్‌లో ప్రకటించారన్నారు. సన్న,చిన్నకారు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.ఫసల్‌భీమా 4 కోట్ల మందికి ఉపయోగపడుతున్నదని ప్రకటించారు.వాస్తవానికి 2.85 కోట్ల మందికి మాత్రమే ఫసల్‌బీమా క్లయిమ్‌లు వస్తున్నాయని, అవి కూడా జరిగిన నష్టంలో 25 శాతానికి మించడం లేదన్నారు.కనీస మద్దతు ధరలు రైతులకు లభిస్తున్నట్లు బడ్జెట్‌లో చెప్పారు. ఇది ముమ్మాటికి రైతులను భ్రమలకు గురిచేసే ప్రకటన మాత్రమే అన్నారు. నానో యూరియా ద్వారా ఎరువుల బ్లాక్ మార్కెట్ ఆగిపోయిందని, నానోడీఏపీని తెస్తామని బడ్జెట్‌లో చెప్పారని, ఇప్పటికీ దేశానికి అవసరమైన ఎరువులలో 60 శాతం ఎరువులతోపాటు 100 శాతం పొటాష్‌ను ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకుంటున్నామన్నారని చెప్పారు. ఒకవైపున ఎరువుల ధరలు పెరిగిపోతుండగా, లక్ష కోట్లు తగ్గించి ఎరువులు అందుబాటులోకి తెచ్చామని కేంద్రం చెప్పడం హాస్యాస్పదమన్నారు. గతంలో ఉపసంహరించుకున్న 3 నల్లచట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. వెంటనే రుణాల మాఫీతో పాటు కనీస మద్దతుధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి, వెంకటరెడ్డి, ఊర్మిల, కోటిరెడ్డి, చౌగాని వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బోధనలతోనే ...
విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- నల్లగొండ ఫ్యామిలీ కోర్టు జడ్జి డి .దుర్గప్రసాద్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఉపాధ్యాయుల బోధనలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యతు ఉంటుందని నల్లగొండ ఫ్యామిలీ కోర్ట్ జడ్జి డి.దుర్గప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లె జాతీయ క్యాన్సర్ నివారణా దినోత్సవం సందర్భంగా క్యాన్సర్‌పై, న్యాయవిజ్ఞానం పైఅవగాహన సదస్సు నిర్వహించారు. డిఎల్‌ఎస్‌ఎ జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ బి దీప్తి, స్థానిక వైద్యాధికారులతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవ స్వరూపులని విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని చెప్పారు. తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించని వాడు జీవితంలో ఏరంగంలో కూడా రాణించడని చెప్పారు. 18 సంవత్సరాలలోపు చిన్నారులు ద్విచక్ర వాహనాలను లైసెన్స్ లేకుండా నడపడం చట్ట విరుద్ధమని విద్యార్థులకు వివరించారు. బాల్యవివాహాలు, జరిపిన వారికి చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. అమ్మాయిలు సమాజంలో జరుగుతున్న చెడును గుర్తించాలని, బ్యాడ్‌టచ్, గుడ్‌టచ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. శారీరకంగా ఎవరైనా ఇబ్బంది పెడితే ఇంట్లో తల్లిదండ్రులకు పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు తెలియపరచాలని అవసరమైతే



1098 కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. చట్టాలను ఉల్లంఘించిన వారికి శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదని హెచ్చరించారు.

తినుబండారాలతో ముప్పు

డిఎల్‌ఎస్‌ఎ జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ బి. దీప్తి.

రోడ్డు వెంబడి తోపుడు బండ్ల మీద తయారుచేసే నూనె వస్తువులకు, చిప్స్ తినుబండారాలతో ముప్పు పొంచి ఉందని వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. ఇంట్లో తయారు చేసే స్వగృహ వంటకాలు మాత్రమే తినాలని తద్వారా క్యాన్సర్ లాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు మండల వైద్యాధికారి రామకృష్ణ క్షేత్రస్థాయి వైద్యాధికారి బడుగు శ్రీరాములు పారా లీగల్ వాలంటీర్లు షబ్బీర్ అలీ, అరుణ, శ్రీశైల చారి కోర్టు సిబ్బంది ప్రభాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశం

- హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి,
- ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

పట్టణంలో మద్ది నరసింహారెడ్డి గార్డెన్‌లో యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుండి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే ఆరు గ్యారెంటీ పదకొండు పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందుకే మరో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. యువజన కాంగ్రెస్ గ్రామస్థాయి కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి నాయకులు వరకు రానున్న స్థానిక సంస్థలలో సముచిత స్థానం కల్పించడంకోసం పూర్తి చేసి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు గిరీష్, సురేష్, కార్యదర్శి సుధాకర్, వెంకన్న, నరేష్, మనోజ్, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, శివరాజు, అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తి రమేష్ గౌడ్, నందరాజు గౌడ్, రమేష్ జగన్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్, దాసరి మధు లింగం, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి రవికుమార్, ఏలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి పార్లమెంట్ 7 అసెంబ్లీల సంబంధించిన యువజన కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



బీమా డబ్బులివ్వడం లేదంటూ...

- కలెక్టరేట్ ఎదుట మహిళా ఆత్మహత్యాయత్నం
- అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కార్మికశాఖలో డెత్ బీమా కోసం దరఖాస్తు చేసుకుంటే అధికారులు దురుద్దేశ్యంతో బీమా డబ్బులు ఇవ్వకుండా ఆపుతున్నారని ఆరోపిస్తూ చివ్వెంల మండలం ఐలాపురంకు చెందిన మహిళా బుడిగ నిర్మల శనివారం కలెక్టరేట్ ఎదుట పెట్రోల్‌బాటిల్‌తో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న పోలీసులు ఆమె వద్ద ఉన్న పెట్రోల్ బాటిల్ గుంజుకోవడంతో ప్రమాదం తప్పింది.అనంతరం ఆమె అదనపు కలెక్టర్ వెంకటొరెడ్డిని కలిసి తన ఆవేదనను విన్నవించుకుంది .తన మామ బుడిగ వెంకటయ్య కార్మికశాఖలో భవన నిర్మాణ కార్మికుడిగా లేబర్ కార్డు కలిగి ఉన్నాడని, అతను గతేడాది మరణించగా ఇన్సూరెన్స్ డబ్బుల కోసం దరఖాస్తు చేసుకున్నామని పేర్కొంది.కాగా సూర్యాపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నాడని వాపోయింది.స్పందించిన అదనపు కలెక్టర్ దరఖాస్తును పరిశీలించి బీమా డబ్బులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కృష్ణాజలాల విషయంలో ...
తెలంగాణకు అన్యాయం జరగనివ్వం

- కేఆర్‌ఎంబీ కేంద్రానికి అప్పగిస్తే ఉమ్మడి నల్లగొండ ఎడారే
- తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్‌ఎస్ ఎంపీల పోరాటం
- రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

కృష్ణా రివర్ మానిటరింగ్ బోర్డు (కేఆర్‌ఎంబీ)కి శ్రీశైలం, నాగార్జునసాగర్ నదీ జలాల నిర్వహణ బాధ్యతలను కేంద్ర జలశక్తి సంఘానికి అప్పగిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారుతుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించడం సిగ్గుచేటన్నారు.ఇన్నాళ్ళుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం ఈ విషయాన్ని తమ ప్రభుత్వం వ్యతిరేకించిందని తెలిపారు.బచావత్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం తెలంగాణ జలాల వాటా విషయంలో రాజీ పడకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా తెలంగాణ హక్కులు కోల్పోకుండా కృష్ణానది జలాలను దక్కించుకోవడానికి పోరాటం చేయాలని సూచించారు.ఈ విషయంలో బీఆర్‌ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో నిరసన తెలిపి కేంద్ర జనరల్ వనరుల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.ఇప్పటికే నాగార్జునసాగర్ ఆయకట్టు కింద వేసిన పొలాలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటడంతో తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కృష్ణా జలాల విషయంలో ఉన్న నిబంధనలను యథాతథంగా ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ, ఎంపీపీ నెమ్మాది భిక్షం పాల్గొన్నారు.

ఇటుక బట్టీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు



నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిమామిడి నుండి మర్యాల రోడ్డు వరుకు రహదారుల పక్కనే అనుకొని ఉండడంతో బట్టీల నిర్వహణతో వెలువడే పొగ వాయు కాలుష్యంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇటుక మట్టిలో పొడిని రోడ్డు పక్కనే గుట్టలుగా పొయ్యడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లారీల వల్ల దుమ్ము ధూళి రావడంతో వాహనాలు నడపడానికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నాయని అనేక సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్మికులను తీసుకొచ్చి కనీస వేతనాలు చెల్లించకుండా చిన్న పిల్లలతో పని చేయించుకుంటూ యాజమాన్యాలు లాభాలు గడిస్తున్నారని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, మండల కమిటీ సభ్యురాలు ముక్కల పున్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయిచెకుముకి సైన్స్ పోటీలు

నవతెలంగాణ-మునగాల

మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు అందె సత్యం మాట్లాడారు.30 ఏండ్లుగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు.చేతబడి బాణామతి పట్ల చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయన్నారు.ఎంఎస్ విద్యా సంస్థల చైర్మెన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి పెంచడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అన్ని పాఠశాలల్లో చెకుముకి టాలెంట్ టెస్టులు పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొన్న జెడ్పీహెచ్‌ఎస్ దోరకుంట.టి ఎస్ఆర్‌జేసీ ఇంగ్లీష్ మీడియం తుంగతుర్తి అంజలి స్కూల్ సూర్యాపేట విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షలకు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలకా బిందునరేందర్‌రెడ్డి, జన విజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు ఎస్‌కె జాఫర్,డీఎస్ స్వామి, దుర్గాప్రసాద్, చందా శ్రీనివాస్, రామచంద్రయ్య,ఆనంద్, రామాంజనేయులు, ఓరుగంటిరవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు, విజయ లక్ష్మీస్మితాబేగం చంద్రయ్య పాల్గొ న్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు బావులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండలపరిధిలోని ఆయా గ్రామాల్లో వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు బోరు బావులు ఏర్పాటు చేసి మంచినీటి సమస్యకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాల మేరకు ఎంపీపీ తన సొంత నిధులతో శనివారం మండల పరిధిలోని ధోనియాల, బుడ్డోనితండా, సీఏపల్లి గ్రామాలలో బోరుబావులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తన వంతు సహాయంగా గ్రామాల్లో మంచినీటి బోరుబావులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.అనంతరం ఆయా గ్రామాల ప్రజలు ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మంగ్యానాయక్, జితేందర్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీరాములు, కొండల్ ,యాదయ్య, వెంకటయ్య పాండు, భద్య రమేష్, నరేష్, బాలు, నార్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య జీవితం
భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం

- ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సామాజిక ఉద్యమ నాయకులు, అలుపెరుగని పోరాట యోధుడు, బట్టు రామచంద్రయ్య జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. బట్టు రామచంద్రయ్య 75వ జన్మదినం పురస్కరించుకొని రాజ్యాంగ రక్షణ పౌర సమాజ పాత్ర అను అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల గౌరవాన్ని కలిగిఉండాలన్నారు. రామచంద్రయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు పబ్లిసిటీ ఫుల్.. డెలివరీ నిల్

- బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు పబ్లిసిటీ ఫుల్ డెలివరీ నిల్ అన్న చందంగా సాగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ ఫేక్ అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ ఈ ప్రభుత్వంలోనైనా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో మరోసారి కేంద్రంలో మోడీ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 13 నుండి 14 సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ అసెంబ్లీ నుండి నాయకులు గెలిస్తే హైదరాబాద్, ఓడిపోతే భువనగిరికి పోతారని ఆరోపించారు. కార్యకర్తలు కంకణ బద్ధులై మూడోసారి మోడీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు.

యువత ఉపాధిని విస్మరించిన కేంద్ర బడ్జెట్ : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా యువతను ఉపాధికి దూరం చేసే విధంగా ఉందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుగ్గ నవీన్, గడ్డం వెంకటేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మొదటి మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఉపాధి అవకాశాలు కల్పించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసిందన్నారు. .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు పాల్గొన్నారు.

పాల బిల్లులు రాక..
రైతులు సతమతం

- పెరుగుతున్న దానా ఖర్చులు



నవతెలంగాణ-వలిగొండరూరల్

ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీ రైతులకు రావాల్సిన పాల బిల్లులుమూడు నెలలుగా చెల్లించడంలో తీవ్ర జాప్యం కొనసాగుతుంది.ప్రభుత్వం చెల్లించే మద్దతు ధర కూడా పెంచకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రైతులకు చెల్లించే బోనస్ కూడా రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులలో ఒక గేదె గాని, ఆవు గాని కొనుగోలు చేయాలంటే సుమారుగా లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుంది.. పాడిని నమ్ముకున్న సన్న కారు, చిన్న కారు రైతులు వాతావరణ పరిస్థితుల ఇల్ల ఇటు పంటలు పండక, పాల బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం విజయ డెయిరీకి తోడ్పాటునందించి ముందుకు తీసుకెళ్లాలని రైతులు కోరుతున్నారు.

పెరుగుతున్న దాన ఖర్చులు-దేశబోయిన ఎట్టయ్య (రైతు)



ప్రస్తుత పరిస్థితుల్లో పశువులను పోషించడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. పశువులకు దాన,తౌడు లాంటి వేయాలంటే క్వింటాలకు 3000 వరకు ఖర్చవుతుంది. రైతులు పశువులను పోషించలేని పరిస్థితి ఏర్పడింది. సబ్సిడీ ద్వారా దానా అందించాలి.

వలిగొండ చిల్లింగ్ సెంటర్ ఇన్‌చార్జ్ కుషాల్ రెడ్డి

ప్రైవేటు డెయిరీలు పాల ఉత్పత్తి పెరిగినప్పుడు పాల రేటును తమ ఇష్టానుసారంగా రేట్లను తగ్గించడం వల్ల ఆ సమయంలో విజయ డెయిరీకి రైతులు ఎక్కువ మొత్తంలో పాలను పంపడం వల్ల ఉత్పత్తి అధికంగా అవుతుంది. దీనివలన పాల బిల్లుల చెల్లింపుల విషయంలో జాప్యం జరుగుతుంది. బిల్లులు చెల్లింపు విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలాగా చూస్తాను. ప్రజలందరూ విజయ ఉత్పత్తులను వాడి సంస్థ దోహదానికి సహాయపడాలి.

కల్లుగీత కార్మికులకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులు కేటాయించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ల అచ్చాలు డిమాండ్ చేశారు. చిట్యాలలోని స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో శనివారం నాడు జరిగిన కల్లుగీత కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కి మరణించిన గాయపడిన గీత కార్మికులకు ఇచ్చే కాడ నిబంధనలు సడలించాలని కోరారు. డాక్టర్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మామిడి హన్మంతు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు గునగంటి క్రిష్ణయ్య, నకిరేకంటి రాములు, ఊడుగు సత్తయ్య,జి, బిక్షపతి, పామనుగుళ్ళ వెంకన్న, మాదగోని దేవయ్య, ముద్దగోని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ లో భేటీ బచావో, భేటీ పడావో

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొట్టేవానితండా పంచాయతీలోని రామన్నగూడెం తండ,ఏనేమీదితండా అంగన్వాడీ కేంద్రంలో శనివారం అనుముల శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ వారి అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడీ చలకుర్తి సెక్టారు సూపర్వైజర్ గౌసియాభేగం హాజరై గ్రామంలో ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.బాలల హక్కులు, ముఖ్యంగా బాలిక సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న పతకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు.పోక్సో 2012 చట్టం,మరియు చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ, బాల్య వివాహాల నిరోధ చట్టం 2006 వంటి వాటిపై అవగాహన కల్పించారు.బాలలకు ఏదైనా ఆపద ఉంటే 1098,100,181 ఉచిత టోల్ ఫ్రీ నెంబర్‌ను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమావత్ శారద, రమావత్ పార్వతి,ఆయాలు దర్జీ, కంసాలి,ఆశావర్కర్ సరోజ, గర్భినులు, బాలింతలు, చిన్నారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు నిరాశ మిగిల్చిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-పెద్దవూర

రైతులకు,మధ్యతరగతి కుటుంబాలకి, ఉద్యోగులకి కేంద్ర బడ్జెట్ నిరాశ మిగిల్చినదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ తెలిపారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ముఖ్యంగా భారతదేశం లో ఎక్కువ మంది జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి వ్యవసాయరంగానికి కేటాయింపులు తగ్గించడం, ఆహారం ఎరువుల రాయితీల్లో తగ్గుదల ఇతర ఉత్పతులపై రాయితీలను విస్మరించడం రైతులకు పెద్దదెబ్బ అని విమర్శలు చేశారు.మోడీ సర్కార్‌కు పేద ప్రజలకంటే కార్పొరేట్ వ్యవస్థలపైనే తమ ప్రేమ అని, బీద వర్గాలపైన తమ ప్రాధాన్యం సవితి ప్రేమలాంటిదని చెప్పకనే చెబుతుందన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు .ఉపాధ్యాయులుగా, ప్రజాప్ర తినిధులుగా, అధికారులుగా విద్యార్థులు తమ పాత్రలను దిగ్విజయంగా పోషించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.సంజీవరావు తెలిపారు.ప్రధానోపాధ్యాయునిగా రమావత్ నితిన్, ముఖ్యమంత్రిగా గాదెపాక మేఘన, కలెక్టర్‌గా నందిని, డీజీపీగా రంజిత్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రిగా సిరివెన్నెల, జిల్లా విద్యాధికారిగా యమున, ఎస్పీగా సాయికుమార్, జెడ్పీ చైర్మెన్‌గా నిరోష, ఆర్జేడిగా శృతి, విద్యాశాఖ కార్యదర్శిగా భగవతి, ఇతర అధికారులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాత్రలను పోషించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10,11న రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 10, 11 తేదీలలో నల్గొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యురాలు ప్రసన్న కోరారు. శనివారం స్థానిక బీసీ హాస్టల్‌లో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లో విద్యార్థినులపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాలలో విద్యార్థులు మహిళలు ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు యూనివర్సిటీల సబ్ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మంది ఈ కన్వెన్షన్‌కు హాజరవుతున్నారని తెలిపారు.ఈ గల్స్ కన్వెన్షన్‌కు అఖిలభారత గర్ల్స్ కన్వీనర్ దిప్తితాదార్‌లి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదానాయక్, డివిజన్ అధ్యక్షుడు జగన్,దామచర్ల మండల కార్యదర్శి వీరన్న, రమేశ్, నగ పుష్ప, ఆదిలక్ష్మీ, దివ్య, ప్రసన్న, త్రివేణి ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రూ.5వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురంలో ఇటీవల మరణించిన బత్తి నర్సమ్మ కుటుంబ సభ్యులకు శనివారం ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లూరు పోచయ్య, బత్తెం బాలరాజు, బత్తేం నరసింహులు, గోరింకల సత్తయ్య, డొంకన్ భాస్కర్, కలకుంట్ల సంపత్, చల్లూరి భాను, బొంత రామ్, బత్తేం నర్సిహులు, తమ్మలి విజయ్, గౌరంకల అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయ ప్రదం చేయాలి

నవతెలంగాణ-దామరచర్ల



దామరచర్ల

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16న జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి.దయానంద్ కోరారు. తహసీల్దార్ ,ఎంపీడీఓలకు సమ్మె నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు, జహీర్, సుబాని,సైదులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద సీఐటీయూ సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో రైతుసంఘం,సీఐటీయూ నాయకులు దహనం చేశారు.ఇందిరా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపారు.అదేవిధంగా ఫిబ్రవరి 16న తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును ఎంపీడీవో కార్యాలయంలో అధికారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుల కొట్టం యాదయ్య,గడగోటి వెంకటేష్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి హనుమంతు,మాడుగుల శీను, ఊరుపక్క భిక్షమయ్య,యాదమ్మ, నర్సింహ, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరిస్తున్న ఉద్యానవన శాఖ అధికారులు

- నల్లగొండ నియోజకవర్గ శాసనసభ స్వతంత్ర అభ్యర్థి గోలి సైదులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సన్న, చిన్న కారు రైతులకు పండ్లు, కూరగాయల తోటలు వాటితో పాటు ఇతర పంటలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన జిల్లా హార్టికల్చర్ అధికారులు సన్న, చిన్న కారు రైతులను పూర్తిగా విస్మరిస్తున్నారని నల్లగొండ నియోజక వర్గ శాసనసభ స్వతంత్ర అభ్యర్థి గోలి సైదులు ఆరోపించారు. శనివారం జిల్లాలోని సన్న, చిన్న కారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకునేఅందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోగల ఉద్యానవన శాఖ కార్యాలయానికి వెళ్లానని తెలిపారు. అక్కడ సిబ్బందితో చర్చించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగుచేస్తున్న పంట వివరాలను తెలుసుకునేందుకు ఉద్యానవన శాఖ కార్యాలయానికి వెళితే ఉద్యానవనశాఖ అధికారి కార్యాలయంలో లేరని తెలిపారు. ఫోన్లో సంప్రదించగా కమిషనర్ ఆఫీస్‌లో మీటింగ్‌లో ఉన్నామని మీకేమైనా సమాచారం కావాలంటే కార్యాలయంలోని హెచ్‌ఓ వద్దా తీసుకోవాలని తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యాలయంలో ఉన్న హెచ్‌ఓను సంప్రదించగా కూరగాయల తోటలకు ప్రభుత్వ సహాయం రెండు సంవత్సరాల నుండి అందడం లేదు. బడ్జెట్ మొత్తం పామాయిల్ చెట్లపైనే పెడుతున్నట్టు తెలిపారని, ఓ కార్పొరేట్ కంపెనీ నుండి చెట్లను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారని పేర్కొన్నారు. మిగతా అధికారులు ఎవరూ అందుబాటులోకి రాలేదని రైతుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు సంప్రదించగా కమిషనర్ కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ విషయాన్ని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపినట్లు పేర్కొన్నారు. కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్‌లో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఉన్నట్లు చెప్పిన విషయాన్ని కార్యాలయ సిబ్బందికి చెప్పగా కమిషనర్ కార్యాలయంలో సమావేశం ఏం లేదని మేడం నల్లగొండలోనే ఉన్నారని చెప్పినట్లు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారులు విధులు సక్రమంగా నిర్వహించకుండా సన్న, చిన్న కారు రైతులను నిర్లక్ష్యం చేస్తూ వారికి అందుబాటులో లేకుండా, ఫోన్లోను తప్పుడు సమాచారాన్ని అందిస్తూనరని ఆరోపించారు. వారిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అశోక్, గండమల్ల శ్రీను, తదితరులు ఉన్నారు.

ఎల్‌కే. అద్వానికి భారతరత్న ప్రకటించడం హర్షణీయం

నవతెలంగాణ-రాజాపేట

మాజీ ఉప ప్రధాని, బీజేపీ వ్యవస్థాపక సభ్యులు ఎల్‌కే.అద్వానికి భారతరత్న ప్రకటించడం ఎంతో సంతోషకరమైన విషయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం రాజాపేట లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా జీవితంలో పారదర్శకత జవాబుదారీతనం రాజకీయ విలువలకు కట్టుబడి దశాబ్దాలుగా దేశ పౌరసత్వ సంస్కృతికి బాధ్యతలతో నిర్వర్తించిన కృషివలుడు అద్వాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన సాయికుమార్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన భోగ చిరంజీవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూరు సాయికుమార్ శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సహాయంతోపాటు నెల రోజులకు సరిపోను మెడిసిన్ (మందులు) అందజేశారు. ఆయనతో పాటు యువజన కాంగ్రెస్ మండల నాయకులు కూనూరు రాజు, కూనూరు బక్కులు, బిఎస్.యాదవ్, ఎస్‌కె .మోహిన్, రాపోలు నాగరాజు, అంతటి సంపత్, తదితరులు ఉన్నారు.

ఇండెన్ గ్యాస్ సిలిండర్‌లో నీరు

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

మండలంలోని జలాలుపురం గ్రామానికి చెందిన కొయ్యడ కాశీనాథ్ ఇండెన్ గ్యాస్ సిలిండర్ తీసుకెళ్లి వంట చేసేందుకు స్టవ్ ముట్టించడంతో మంట రాకపోవడం రెండు మూడు సార్లు ప్రయత్నం చేసిన మంట రాలేదు. సిలిండర్‌ను ఊపడంతో నీళ్లు బయటికి వచ్చాయి. స్థానిక ధర్మశాస్త్ర గ్యాస్ ఇండస్ట్రీ ఏజెన్సీ వారికి ఫోన్ చేయగా దీనికి మాకు సంబంధం లేదని పైనుంచి వస్తుందని బదులిచ్చారు. ఇలాంటి మోసాలు జరగకుండా గ్యాస్ ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వలిగొండ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు బైకు పై నుండి కిందపడి కాలు విరిగి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరిపంగి స్వామిని శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల కేంద్రంలో పరామర్శించారు ఈ కార్యక్రమంలో చిలుకూరి సత్తిరెడ్డి కాసుల వెంకన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిట్టా బాలకృష్ణా రెడ్డి



నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని జంగారెడ్డి పల్లెకు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది బద్దం రామకృష్ణా రెడ్డి మాతృ మూర్తి బద్దం సావిత్రమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి పాల్గొని వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గోమారి సుధాకర్ రెడ్డి, మందడి జితేందర్ రెడ్డి, మస్కు నర్సింహా, నానచర్ల రమేష్, కొండూరు సత్తయ్య, అంబటి మోహన్ , నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.